www.akshratimes.com

తెలుగు దినపత్రిక

# అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

RNI.NO : APTEL/2022/90211

సంపుటి : 04 సంచిక : 001 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 15 - 04 - 2026

Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి




## ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు

- ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు
- అన్ని ర్యాంకుల సిబ్బందికి ఈ సెలవులు వర్తింపజేయాలని డీజీపీ ఆదేశం
- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనల ప్రక్రియలో మార్పులు
- మే 1 నుంచి పెన్షన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని ఉత్తర్వులు

# 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- నియోజకవర్గాల పునర్విభజన
- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళ్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



**ఢిల్లీ :**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది.పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది.సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. - మిగతా 2 లో



# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్


- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో ప్రారంభమైన దేశంలోని తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు
- భవిష్యత్తులో ఏఐ, క్వాంటం రంగాలకు అమరావతి హబ్‌గా మారుతుందన్న నిపుణులు
- దేశీయంగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ, ధ్రువీకరణలో ఈ కేంద్రాలు కీలకం
- నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా పూర్తి స్వదేశీ టెక్నాలజీతో ఏర్పాటు

**అమరావతి :**

అద్భుత ఘట్టానికి అమరావతి వేదికైంది. దేశంలోనే తొలి క్వాంటం ఫెర్టిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని కొనియాడారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్ లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎస్ఆర్ఎం నుంచి మేధా టవర్స్‌లోని టెస్ట్‌బెడ్‌ను - మిగతా 2 లో

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు



**అమరావతి :**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని - మిగతా 2 లో

# 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు




- అమెరికా ఇరాన్ ల అణు చర్చల్లో వీడని చిక్కుముడి“
- అణు కార్యక్రమాలపై 20 ఏళ్ల నిషేధానికి అమెరికా ప్రతిపాదన
- 5 ఏళ్ల వరకైతే ఓకే అంటూ అంగీకారం తెలిపిన ఇరాన్
- పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ వాతావరణం

# అమెరికాలో భూప్రకంపనలు

- ఇళ్ల నుంచి పరుగులు తీసిన ప్రజలు
- అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో బలమైన భూకంపం
- రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైన తీవ్రత
- సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో భూకంప కేంద్రం




# 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం

- తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
- ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య



**హైదరాబాద్ :**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ - మిగతా 2 లో

# ఆర్టీసీ సమ్మె వద్దు

- ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుం దామన్న..పొన్నం ప్రభాకర్
- కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న పొన్నం
- 1,134 కారుణ్య నియామకాలను పూర్తి చేశామని వెల్లడి
- పీఆర్సీ పరిశీలనలో ఉందన్న మంత్రి



**హైదరాబాద్ :**

ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు.విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ–ఉద్యోగుల సంక్షేమం–ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు.తమ డిమాండ్లు - మిగతా 2 లో


# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- లోయర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజనవిషయంలో జేపీ కుట్రలు చేస్తోందనివిమర్శ



**హైదరాబాద్ :**

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు.పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు - మిగతా 2 లో




## కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

- కేటీఆర్ కీలక ప్రకటన
- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన
- మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి

# సంపాదకీయం

## కొత్త గాలి



పశ్చిమాసియా మొదలుకొని ప్రపంచం నలుమూలల నుంచీ దుర్వార్తలే వింటున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఇది మరో పిడుగుపాటు. పదహారేళ్లుగా హంగేరిని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్న కన్సర్వేటివ్ జాతీయవాది, ప్రధాని విక్టర్ ఒర్బాన్ ఘోరంగా ఓటమిపాలయ్యారు. 199 స్థానాలున్న పార్లమెంటుకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయన పార్టీ ఫిడెస్‌కి కేవలం 55 స్థానాలు మాత్రమే రాగా, ఆయన్నుంచి విడిపోయి, మధ్యేవాద మితవాద పక్షం టీసా పార్టీని స్థాపించిన పీటర్ మాజార్‌కు అనూహ్యంగా 138 స్థానాలు లభించాయి. తీవ్ర మితవాద పక్షం అవర్ హోంల్యాండ్‌కు 6 దక్కాయి. తుది ఫలితాలు అధికారికంగా ప్రకటించాల్సివుంది. ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయిస్తున్న ఒర్బాన్ ఓటమిని ఎవరూ ఊహించలేదు. ఆయనపై ప్రజానీకంలో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని స్వతంత్ర సర్వే సంస్థలు చెప్పినా ఎవరూ నమ్మలేదు. టీసా పార్టీ దాదాపు 6 శాతం పాయింట్ల ఆధిక్యత తెచ్చుకుంటేనే కనీసం సాధారణ మెజారిటీ కూడా అసాధ్యమని కొన్ని మీడియా సంస్థలు చెప్పగా... అధికార పార్టీకన్నా టీసా పది పాయింట్లు వెనకబడివుందని ప్రభుత్వ అనుకూల మీడియా ఢంకా బజాయించింది. ఈ ఎన్నికల సందర్భంగా హంగేరి ఏమాత్రం పొంతనలేని రెండు భిన్న ప్రపంచాలు చూసింది. అధికారపక్షం వైపు మొగ్గే ప్రపంచం ఒర్బాన్ మరో నాలుగేళ్లు ఏలబోతున్నారంటూ మోత మోగించింది. అందులో మీడియా సంస్థలూ, సామాజిక మాధ్యమాలూ, 'సాధారణ పౌరులూ' ఉన్నారు. అటు పీటర్ మజార్‌ను సమర్థించే ప్రపంచం అందుకు భిన్నమైన విశ్లేషణలు చేసింది. ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే 'నిజమైన ప్రపంచం' అయివుంటుందని అందరికీ తెలుసు. సోమవారం ఓట్ల లెక్కింపు తర్వాత 'నకిలీ ప్రపంచం' బట్టబయలైంది. ఒర్బాన్ హంగేరికి మాత్రమే పరిమితమైన సాధారణ నాయకుడు కాదు. ఆయన్ను అధికార పీఠం ఎక్కించిన ఫార్ములా దేశదేశాల నాయకులకూ శిరోధార్యంగా మారింది. సంప్రదాయవాదాన్నీ, జాతీయవాదాన్నీ నెత్తికెత్తుకుని ప్రజల భావోద్వేగాలను ఉచ్ఛస్థితికి తీసుకెళ్లటం ఎలాగో ఒర్బాన్ నేర్పారు. అమెరికాకు మాత్రమే కాదు... ప్రపంచానికంతకూ పెను సమస్యగా మారిన ట్రంప్ ఆయన స్ఫూర్తితోనే మాగా (మళ్లీ అమెరికాను మహోన్నతం చేద్దాం) ఉద్యమానికి అంకురార్పణ చేశారు. ఒర్బాన్‌కు ట్రంప్, పుతిన్ సన్నిహితులు. వారిద్దరి మాదిరే ఈయూతో వైరం. ఒర్బాన్ మార్కు ఏలుబడికి ఇంటా బయటా శత్రువులు అవసరం. వారు ఈయూ, కమ్యూనిస్టులు, వలసదారులు, శతకోటీశ్వరుడు, దాత జార్జి సోరోస్ ఎవరైనా కావొచ్చు. అభద్రతా భావన కూ. విదేశీ బెడదకూ, సమాజంలోని నైతిక పతనానికీ, ఇతరత్రా ప్రమాదాలకూ సర్వరోగ నివారిణి తాను మాత్రమేనని ఒర్బాన్ పదహారేళ్లపాటు నమ్మించగలిగారు. 'సూపర్ మెజారిటీ' వచ్చినా పాలనపై పూర్తిస్థాయి పట్టు సంపాదించటం టీసా పార్టీకి అంత సులభం కాదు. ఎందుకంటే సకల అధికార వ్యవస్థలూ ఒర్బాన్ అనుకూలురతో నిండివున్నాయి. ఆర్థిక సంస్థలూ, అధికార యంత్రాంగం, ఎన్నికల సంఘం, అవినీతి నిరోధక విభాగం వగైరాలన్నీ ఆయన మనుషుల చెప్పుచేతల్లో నడుస్తున్నాయి. ఈయూ నుంచి బయటికొస్తేనే సకల సమస్యలూ పరిష్కారమవుతాయని ఆయన చెప్పిన మాటలు విశ్వసించబట్టే ఆర్థికంగా అధోగతిలోవున్నా జనం నమ్మారు. ఒర్బాన్ అనుకూల వ్యాపార సంస్థలు మాత్రమే లాభార్జనతో కళకళలాడాయి. నిరుద్యోగం పదేళ్ల రికార్డును అధిగమించింది. నిరుడు ఆర్థిక వృద్ధి 0.4 శాతం. కొన్నేళ్లుగా కష్టాల్లోవున్న పోలెండ్ సైతం 3.6 వృద్ధి రేటు సాధించగా... బల్గేరియా, రుమేనియా సైతం మెరుగ్గా ఉన్నాయి. ఇక అవినీతిలో హంగేరిది అగ్రస్థానం. ఇరాన్ శాంతి చర్చలకన్నా ముందు, ఒర్బాన్ గెలుపుకోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హంగేరి వెళ్లి ప్రచారం చేశారు. కానీ ఇరాన్ శాంతి చర్చల మాదిరే, ఒర్బాన్ కూడా కుప్పకూలారు. ఆయన ఓటమితో ఈయూ దేశాలు పండగ చేసుకుంటున్నాయి. హంగేరి ప్రజలు తమతోనే ఉన్నారని సంబరపడుతున్నాయి. కానీ అధోగతిలోవున్న హంగేరికి అందరూ ఆపన్న హస్తం అందించటం అత్యవసరం.

# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్

**మొదటిపేజీ తరువాయి** – సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరం మేధా టవర్స్‌లో 2 వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ఏర్పాటయ్యాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారంతో క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయమని సీఎం అన్నారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకుందని తెలిపారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో




పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉపయోగపడేలా ఉంటాయని వెల్లడించారు.

**డిసెంబరు నుంచి క్వాంటం వ్యాలీ ప్రారంభం:** రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, సైబర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సాంకేతికతను అనుసరించటం కాకుండా దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపీ ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌తో పాటు ప్రతీ 1000 మందికి ఒక స్టార్టప్‌ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం సంస్థల భాగస్వామ్యంతో లక్షలాది మందిని క్వాంటం రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టంచేశారు. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో భవిష్యత్తును నిర్మిస్తున్నామని అన్నారు. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉందన్నారు. క్లైమేట్ మోడలింగ్ లాంటి అంశాలను చేపట్టవచ్చునని అభిప్రా యపడ్డారు. క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్‌లలో విస్తృతంగా ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు

**మొదటిపేజీ తరువాయి** – విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా, కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం





పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పెన్షనర్లకు కొత్త నిబంధన**

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

**మొదటిపేజీ తరువాయి** – రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన



కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది

**మొదటిపేజీ తరువాయి** – పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేద్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేద్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేద్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని,



దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతా మన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర :** కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేద్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

**మొదటిపేజీ తరువాయి** – వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకా నున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల




సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపో యారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు



**మొదటిపేజీ తరువాయి** – పాకిస్థాన్ వేదికగా అమెరికా, ఇరాన్ ల మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. దాదాపు 21 గంటల పాటు జరిగిన ఈ సుదీర్ఘ చర్చలు అర్ధాంతరంగా ముగియడానికి ఓ కీలక అంశంపై ఇరు దేశాలు పట్టుబట్టడమే కారణమని సమాచారం. ఇరాన్ అణు కార్యకలాపాలపై ఆంక్షల విషయంలో ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. ఇరాన్ యురేనియంను శుద్ధి చేసే కార్యక్రమాన్ని కనీసం 20 ఏళ్ల పాటు నిలిపివేయాలని అమెరికా పట్టుబట్టింది. అయితే, ఇరాన్ దీనికి ససేమిరా అంది. గరిష్ఠంగా ఐదేళ్ల కాలపరిమితికి మాత్రమే తాము ఒప్పుకోగలమని, ఆ తర్వాత తమ అణు అవసరాల దృష్ట్యా సమీక్షించుకుంటామని స్పష్టం చేసింది. ఈ 15 ఏళ్ల వ్యత్యాసమే చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణమైందని అధికార వర్గాల సమాచారం. చర్చలు విఫలమైన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ మొండి వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపిస్తూ హార్మూజ్ జలసంధిలో నౌకాదళ దిగ్బంధనానికి ఆదేశించారు. సుమారు 15 యుద్ధనౌకలతో ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టిన అమెరికా, ఇరాన్ నౌకాశ్రయాల నుంచి జరిగే రాకపోకలను పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న యురేనియం నిల్వలను కూడా దేశం దాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది.

# అమెరికాలో భూప్రకంపనలు



**మొదటిపేజీ తరువాయి** – అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో నిన్న సాయంత్రం భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.7గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం లేదు. నెవాడాలోని సిల్వర్ స్ప్రింగ్స్‌కు ఆగ్నేయంగా సుమారు 20 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూమికి సుమారు 9 నుంచి 10 కిలోమీటర్ల లోతులోనే ప్రకంపనలు రావడంతో దీని ప్రభావం ఎక్కువగా కనిపించింది. భూకంపం కారణంగా రెనో, కార్సన్ సిటీ వంటి నగరాల్లోని భవనాలు స్వల్పంగా కంపించాయి. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రస్తుతం అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ తాజా వివరాలను సేకరిస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మె వద్దు

**మొదటిపేజీ తరువాయి** – నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించారు.

## 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి** – ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.




## రంప ఎర్రం పాలెంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు మండలంలోని ఘనంగా నిర్వహించారు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమానలేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన నీలి రంగు జెండా ఎగరవేశారు. అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు నక్క రమేష్ గుల్ల రాంబాబు తలారి వంశీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మానవ హక్కుల ఫౌండేషన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ సత్యానందం ముగింపు ఉపన్యాసాన్నిచ్చారు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహ దాత అల్లాడి ఇమ్మానుయేలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను గ్రామస్తులకు వివరించారు. గోకవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, గ్రామ మాజీ సర్పంచ్ తొట్ట సత్యనారాయణ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తాడేపల్లి ప్రసాద్ కార్యదర్శి గోవ్వడ అన్నవరం, దళిత పెద్దలు పోలవరపు పాండవులు, గుడిసె శేషయ్య, గోలి ముసలయ్య, బత్తిన ముసలయ్య, హాజరు కాగా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మహిళలు యువకులు వందలాదిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు




**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** నవభారత రాజ్యాంగ చట్ట నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రంప యర్రంపాలెం ఎస్సీ పేట వాటర్ ట్యాంకు వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు హైస్కూల్లో వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు , గ్రామ మాజీ సర్పంచ్ తొట్టా సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు దంగేటి వెంకటరత్నం(ప్రెసిడెంట్ ) గ్రామ ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు, పంచాయతీ మెంబర్ తలారి కాటమస్వామి, మొదలగు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల అధ్యక్షులు పాటి రాంబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితము నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన ప్రస్థానం నల్లేరు మీద నడకలాగా సాగలేదని అనేక అటు పోట్లను ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అంటరానితనాన్ని అధిగమించి తన మేధాశక్తి చేత తన ప్రతిభా పాటవాల చేత అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకున్నారని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్గా భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మరియు జాస్మిన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బత్తిన రామకృష్ణ, పాలిక రమణ, అంబేద్కర్ యూత్ మరియు ఎస్సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..




**కుక్కునూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** మండలం అమరవరం పంచాయితీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామాల్లో అంబరాన్నంటాయి. ఈ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు అంబేద్కర్ అభిమానులు, అమరవరం సచివాలయం సిబ్బంది, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. 'జై భీమ్.. జై అంబేద్కర్' అంటూ నినాదాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒబినేని బాలకృష్ణ, ఓబీనేని సత్య నారాయణ, దుర్గం అంబేద్కర్, టిడిపి నాయకులు గొల్లమూడి శ్రీనివాసరావు, జనసేన నాయకులు నూకల వినోద్, కాకాని తిరుపతయ్య, దండు వాసు, సచివాలయం సిబ్బంది, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కుక్కునూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గణపవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు, గ్రామ సచివాలయ సిబ్బంది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత లక్ష్మీ (సిడిపిఓ) ప్రసంగిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, సమానత్వం, సామాజిక న్యాయం, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, అనంత లక్ష్మీ (సిడిపిఓ), అజయ్ కిరణ్ (గణపవరం సెక్రటరీ) ,భూమయ్య (డిజిటల్ అసిస్టెంట్), లక్ష్మీ ప్రసన్న (ఇంజనీరింగ్ అసిస్టెంట్ ),సౌజన్య ( మహిళా పోలీసు), పావని (వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్), రూప (హార్టికల్చర్ అసిస్టెంట్), దివ్య తేజ (వెటర్నరీ అసిస్టెంట్), గణపవరం పంచాయతీ టిడిపి అధ్యక్షులు గాడిద రాంబాబు టిడిపి, మాజీ మండల కార్యదర్శి గాడిద నాగేశ్వరరావు, గణపవరం పంచాయతీ మాజీ సర్పంచ్ తురసం సత్యనారాయణ, బిజెపి కార్యకర్త శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.ద

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు



**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** నవభారత రాజ్యాంగ చట్ట నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం దేవీ చౌక్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితము నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన ప్రస్థానం నల్లేరు మీద నడకలాగా సాగలేదని అనేక అటు పోట్లను ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అంటరానితనాన్ని అధిగమించి తన మేధాశక్తి చేత తన ప్రతిభా పాటవాల చేత అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకున్నారని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్గా భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సమసమాజ స్థాపకులు బిఆర్ అంబేద్కర్

### శాసనసభ్యులు వనమాడి కొండబాబు




**కాకినాడ,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-** సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు కాకినాడ నగరంలో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఇంద్రపాలెం సెంటర్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేషన్ భవనం, గుడారగుంట సెంటర్, రైతు బజార్ ప్రాంతం నందు నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుడారి గుంట సెంటర్ నందు సి కోటి అప్పలకొండ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, శాసనమండలి సభ్యులు ప్యారాబత్తుల రాజశేఖర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. రైతు బజార్ ప్రాంతం నందు నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం పేదలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ ని, అపర మేధావి అంబేద్కర్ భారతీయుడిగా పుట్టడమే మనం చేసుకున్న అదృష్టం అని, బడుగు, బలహీనులకు అణగారిన వర్గాల వారికి, పీడిత ప్రజల తరపున వారి హక్కుల సాధనకై ఆయన చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. అంటరానితనాన్ని సమాజంలో రుగ్మతులను దూరం చేసేందుకు ఆయన జరిపిన కృషి అజరామరమని, అంబేద్కర్ ఆదర్శ భావాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబటి సత్యనారాయణ చిన్న, కొల్లాబత్తుల అప్పారావు, పలివల రవి అనంత కుమార్, సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, ఏడిద శ్రీను, పెదపూడి కుమార్, పిల్లి శివకుమార్, బత్తిన ఉమా, పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, సాదే సత్తిబాబు, ముదే రాజబాబు, వానపల్లి పోలీస్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ అడుగులు



**కాకినాడ,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-**సామాజిక న్యాయం, సమానత్వం సాధించాలన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మ శ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొల్లాబత్తుల అప్పారావు తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంటరానితనం, అస్పృశ్యత లేని సమసమాజ స్థాపనే అంబేద్కర్ జీవిత లక్ష్యమని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని ఆయన ప్రగాఢంగా నమ్మారని తెలిపారు. మహిళల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు, రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భారత రాజ్యాంగాన్ని భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి అత్యంత పవిత్రమైన గ్రంథంగా వారు అభివర్ణించారు. స్వర్గీయ ఎన్.టి.రామారావు కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీని స్థాపించారని, ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మహిళలకు సమాన హక్కుల కోసం అహర్నిశలు కృషి చేశారని నేతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం అందించడంలో, మహిళలకు పెద్దపీట వేయడంలో టీడీపీని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని ప్రశంసించారు. గతంలో ప్రతిభా భారతికి అసెంబ్లీ స్పీకర్గా, జి.ఎం.సి బాలయోగికి పార్లమెంట్ స్పీకర్గా అవకాశం కల్పించడం ద్వారా అణగారిన వర్గాలకు టీడీపీ అత్యున్నత రాజకీయ గౌరవం దక్కేలా చేసిందని గుర్తుచేశారు. అలాగే, ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఉన్న సమయంలో చేసిన కృషితోనే 1990లో అంబేద్కర్ గారికి 'భారతరత్న' దక్కిందని వారు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయని టీడీపీ నేతలు విమర్శించారు. ఆ చీకటి రోజుల్లో సైతం ప్రజాస్వామ్యం నిలబడిందంటే, దానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పటిష్టంగా ఉండటమే కారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి చిన్న, కాకినాడ టౌన్ పార్టీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, స్టేట్ డైరెక్టర్ గదుల సాయి బాబా, పలివెల రవి అనంతకుమార్, బంగారు సత్యనారాయణ, పెదపూడి కుమార్, పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, తుమ్మల రమేష్, చప్పిడి వెంకటేశ్వరరావు, ఎస్ కే రహీమ్, గాడి శివ రామ కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన జుత్తుగ నాని

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేసిన జుత్తుగ నాని




**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-**ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంపిణీ చేశారు రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన జుత్తుక నాని. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంతో కొంత పేదరిక సహాయం చేయాలని ఒక ఉద్దేశంతో తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షులు బత్తిన రామకృష్ణ కోరిక మేరకు సుమారు 50 మంది పేషెంట్లకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీను, అల్లాడి అరుణ, హాస్పటల్ సూపరింటెంట్ డాక్టర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ పండ్లు పంపిణీ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మసిస్ట్ కరాసు శివరామకృష్ణ, ఎల్ఐసి సీనియర్ ఏజెంట్ గారబోయిన శ్రీనివాస్, ప్రముఖ డిస్టెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు వైవి, తదితరులు ఈ రోగులకు పండ్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రముఖ దాత జుత్తుక నాని మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు దాత జుత్తుగా నానిని డాక్టర్ రామలక్ష్మి అభినందిస్తూ ప్రతి ఒక్కరిలోనూ సేవా గుణం కలిగి ఉండాలని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా రంప ఎర్రంపాలెం గ్రామానికి చెందిన కొండేపూడి వెంకట్ కుమార్, కొండేపూడి చైతన్య, నక్కా రమేష్, ఈత కొట్టు సురేష్, కొండేపూడి రాహుల్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ భాగ్యశ్రీ,మరియు హెడ్ నర్స్ విమల కుమారి, నర్స్ భాగ్యలక్ష్మి, వై సుధారాణి, మెడికల్ సిబ్బంది పవన్, రవణ, జీవ, త్రివేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకాలు - పట్టించుకోని అధికార యంత్రాంగం..





**కుక్కునూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:-**మండలంలో గ్రావెల్ దొంగలు రెచ్చిపోతున్నారు. మండల పరిధిలోని కొండపల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి కొండ ప్రాంతాన్ని కొందరు అక్రమార్కులు జేసిబి మేషన్లతో తవ్వేస్తూ, గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నప్పటికీ.. పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారుల అండదండలు తోడవడంతో పట్టపగలే అక్రమంగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో గ్రావెల్ తరలిస్తున్నారు. నిర్మాణాలకు, ఖాళీ స్థలాల్లో నింపేందుకు ఉపయోగకరమైన మట్టిని దర్జాగా కొండల్ని పిండిచేసి లక్షల విలువచేసే గ్రావెల్ ను పట్టపగలే అధికారుల కనుసన్నల్లో అక్రమంగా తరలిస్తున్నారు. గ్రావెల్ అక్రమ తరలింపుపై స్థానికులు కుక్కునూరు తాసిల్దార్ కు మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం తోపాటుగా, 112 కు ఫోన్ చేసి పిర్యాదు చేయగా ఉదయం సుమారు 10గంటల సమయంలో పోలీస్,రెవిన్యూ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకొని గ్రావెల్ తవ్వకాలు నిలుపుదల చేసి జెసిబి మిషన్, ట్రాక్టర్లను బయటకు పంపించేశారు.అక్కడి నుండి అధికారులు వెళ్లిన గంట తర్వాత మరలా గ్రావెల్ తోలకాలు యదేచ్చగా కొనసాగిస్తుండడంపై సంబంధిత ఇంత అధికారులు పలుమార్లు ఫోన్ చేసిన స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో గ్రావెల్ తవ్వకాలు జరపాలంటే ప్రభుత్వ అనుమతులు పొంది ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ.. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి లక్షల విలువచేసే గ్రావెల్ లో అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి.ఈ గ్రావెల్ దందా స్థానిక నాయకుల కను సన్నల్లోనే జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రావెల్ తవ్వకాలు, అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు





**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** నవభారత రాజ్యాంగ చట్ట నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గోకవరం దేవీ చౌక్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం ఉదయం బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బిజెపి సీనియర్ నాయకుడు ఉంగరాల ఆది విష్ణు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితము నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితము వడ్డించిన విస్తరి కాదని పూలపాన్పు కాదని ఆయన ప్రస్థానం నల్లేరు మీద నడకలాగా సాగలేదని అనేక అటు పోట్లను ఎదుర్కొని పేదరికాన్ని అధిగమించి అంటరానితనాన్ని అధిగమించి తన మేధాశక్తి చేత తన ప్రతిభా పాటవాల చేత అత్యున్నతమైనటువంటి స్థానానికి చేరుకున్నారని భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్గా భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రధాన పాత్ర వహించి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి కోనా వెంకట సురేష్, మండల బిజెపి కోశాధికారి ముమ్మిడివరపు రామకృష్ణ, మామిడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### – రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల








**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం గ్రామంలో ఆదివారం జరిగిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలిత న్యూ అంబేద్కర్ కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దేవిచౌక్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సంజీవయ్య నగర్ లోని పాఠశాల వద్ద బీజేపీ దళిత నాయకుడు కందికట్ల మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ర్యాలీలో పాల్గొన్నారు. అదే విధంగా మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ చిన్నారులకు చాక్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, ఆయన సేవలను కొనియాడారు. ఇప్పుడు మనతో ఆ మహనీయుడు లేకపోవచ్చు కానీ ఆయన ఆశయాలు సజీవంగా ఉన్నాయని వాటిని కొనసాగించడం మన అందరి బాధ్యత అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన రాజ్యాంగం వల్ల ఈరోజు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, మండే గౌతమ్, తుమ్మల బుజ్జి, కేబుల్ రాజు, బాతు అనంద్, సుబ్బారావు, బీజేపీ కార్యకర్తలు, దళిత యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నాగారం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ మాజీ సభ్యుడు ఎం. సత్యనారాయణ (99) తన నివాసంలో ఘనంగా నివాళులు అర్పించారు. వేసవి ప్రభావంతో ఆరోగ్య కారణాల వల్ల బయటకు రాలేకపోయిన ఆయన, గతంలో అనేకసార్లు ముంబైలోని అంబేద్కర్ సమాధి వద్ద నివాళులు అర్పించిన సందర్భాలను స్మరించుకున్నారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. తన మనసును అర్థం చేసుకుని ఇంటి వద్దే నివాళులు అర్పించే ఏర్పాట్లు చేసిన నాగారం మాజీ పురపాలక సంఘాధ్యక్షుడు కౌకుంట్ల చంద్ర రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, నక్క కిషోర్ గౌడ్, భువనేశ్వరి, కృష్ణ చారి, రాజు గౌడ్ తదితరులు, కాలనీ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) డాక్టర్ బి .ఆర్.అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు





**ఉప్పల్, ఏప్రిల్ 14, అక్షరా టైమ్స్** :డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) బీరప్పగడ్డ డివిజన్‌లోని ఎస్‌బిహెచ్ బ్యాంక్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఇర్షాద్ ఖాన్ కి భారత రాజ్యాంగ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు. అలాగే, జై భీమ్ మేధావుల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూడా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలు, సమానత్వం మరియు సామాజిక న్యాయం పై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ ఘటాన్, అంజయ్య, శ్రీరామ్, శ్రావణ్ తదితర ప్రముఖులు మరియు అనేక మంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి, సమానత్వం మరియు సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలి అని పేర్కొన్నారు.

## న్యాయ మార్గదర్శి అంబేడ్కర్‌కు నివాళి






**కుషాయిగూడ, ఏప్రిల్14. అక్షర టైమ్స్ :** –భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుషాయిగూడలోని జిల్లా కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రజల హక్కులకు బలమైన రక్షణగా నిలిచిందని తెలిపారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను సమాజంలో స్థిరపరిచిన మహనీయుడిగా అంబేడ్కర్‌ను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సదస్సులో న్యాయమూర్తులు దుర్గ ప్రసాద్, ప్రశాంతి, రాజు లాడే, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సు ద్వారా అంబేడ్కర్ న్యాయ సిద్ధాంతాలు సమాజ నిర్మాణానికి కీలకమని, న్యాయం అందరికీ చేరే విధంగా పనిచేయాలనే బాధ్యత ప్రతి ఒక్కరిదని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## అతి వేగంతో ఒక నిండు ప్రాణం బలి

### – చెర్లపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**చెర్లపల్లి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెర్లపల్లి పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా విషాదాన్ని కలిగించింది. పోలీసుల వివరాల ప్రకారం, ఈ ప్రమాదం ఏప్రిల్ 13 రాత్రి సుమారు 8:45 గంటల సమయంలో జై శంకర్ విగ్రహం సమీపంలో చోటుచేసుకుంది. గొల్ల సురేంద్ర (32), గతంలో ఫిర్యాదుదారు సంస్థలో పనిచేసిన వ్యక్తి, జై శంకర్ విగ్రహం వద్ద టీ తాగిన అనంతరం తన జూపిటర్ బైక్ (TG 08 A 9152) పై సిపెట్ కాలేజ్ రోడ్ వైపు వెళ్తున్నాడు. అదే సమ యంలో సురానా ఎక్స్ రోడ్ నుంచి చక్రిపురం వైపు అతి వేగంగా, నిర్లక్ష్యంగా వస్తున్న పల్సర్ బైక్ (A P 37 DS 5708) అతని వాహ నాన్ని ఢీకొట్టింది. ఈ ఢీకొట్టే తీవ్రతకు సురేంద్ర రోడ్డుపై పడిపోయి తలకు, కాళ్లకు సహా శరీరంలోని పలు భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ యజమాని వనమాల వీరేంద్ర ఘటనను వెంటనే ఫిర్యాదుదారు యెరాసి మనీసుజన్ రెడ్డికి తెలియజేశారు. అనంతరం బాధితుడిని తక్షణమే సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ పరీక్షించగా, రాత్రి 11:35 గంటలకు ఆసుపత్రికి చేరుకునే సమయానికి సురేంద్ర అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెర్లపల్లి పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ తెలిపారు. అతి వేగం, నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికులు మాత్రం రహదారులపై పెరుగుతున్న వేగపరమైన ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ కృషి

### తాసిల్దార్ పి.రామకృష్ణ







**గోకవరం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని మండల రెవెన్యూ అధికారి అచ్చుతాపురం గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పి రామకృష్ణ అన్నారు. సోమవారం అచ్యుతాపురం గ్రామంలో ఎస్సి పేటలో మాల మహానాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి సమ సమాజ నిర్మూలన కోసం రాజ్యాంగం అనే ఆయుధాన్ని తయారు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, గోకవరం గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్, పంచాయతీ కార్యదర్శి ప్రణవ్, విలేజ్ రెవెన్యూ అధికారి దివాకర్ బాబు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో పట్టు వస్త్రాల సమర్పణ

### – పట్టు వస్త్రాల సమర్పణతో చేర్యాల్ నృసింహా స్వామి దేవాలయ ప్రతిష్ట మరింత వృద్ధి





**కీసర,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** మేడ్చల్మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రాంపల్లి దాయర (వెంకులోనిగుట్ట)లో ఉన్న హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రతినిధులు చేర్యాల్ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి నాయకత్వంలో ట్రస్ట్ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ ప్రతిష్టను మరింతగా పెంపొందించేందుకు, స్వామివారి కృపాభిక్షలు లభించాలని ఆకాంక్షిస్తూ పట్టు వస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమర్పణ భక్తి, శ్రద్ధలకు ప్రతీకగా భావిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల మధ్య ఆధ్యాత్మిక అనుబంధాన్ని బలోపేతం చేయడం, సమాజంలో భక్తి భావనను పెంపొందించడం లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. అనంతరం భక్తులు, స్థానిక ప్రముఖులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు.

## న్యూ మారుతీ నగర్ కాలనీలో అంబేద్కర్ జయంతి ఘనంగా



**కాప్రా, ఏప్రిల్14. అక్షర టైమ్స్:–**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ న్యూ మారుతీ నగర్ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి , రజనీకాంత్ రెడ్డి , రమేష్ యాదవ్ , కృష్ణా రెడ్డి , కిషోర్, చారి ప్రభాకర్, హరి నాయక్, చిన్న తదితర నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు భారీగా పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన నాయకులు మరియు కాలనీ ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేడ్కర్ ఆశయాలకు కాంగ్రెస్ అండ

### పరమేశ్వర్ రెడ్డి





**కాప్రా,ఏప్రిల్14.అక్షర టైమ్స్:**–ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు దేశంలో కాంగ్రెస్ పార్టీనే కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడం ద్వారా దళితులలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని ఆయన తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో గాంధీ నగర్ యువకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అనేక అడ్డంకులు ఎదురైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేసి దళితుల హక్కులను కాపాడారని గుర్తు చేశారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ నగర్ యువకుల సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మల్లాపూర్‌లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహణ





**మల్లాపూర్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**మల్లాపూర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, సీనియర్ నాయకులు మక్తల బాలరాజ్ గౌడ్, జెమిలా బేగం, ముజీబ్, ఎస్వి కిట్టు, జానీ భాయ్, శైలజ, నిర్మల రెడ్డి, సునీత, ఇంతియాజ్, ఫిరోజ్, అక్బర్, అన్వర్, వినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈసీ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం 150 మందికి సేవలు





**చర్లపల్లి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**ప్రజలు ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహించాలని చర్లపల్లి సీఐ సుధాకర్ సూచించారు. మంగళవారం ఈసీ నగర్ సీనియర్ సిటిజన్ భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. శశి చేయూత దాతృత్వ సంస్థ, శ్రీ రామానుజ సేవా సంస్థ, జనహిత సేవా సంస్థ, కిమ్స్ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 150 మందికి వైద్య సేవలు అందించారు. నిపుణ వైద్యులు ఎముకల సమస్యలు, మహిళల ఆరోగ్యం, చిన్నారుల వైద్యం, సాధారణ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, చక్కెర పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. నేత్ర, దంత పరీక్షలు కూడా నిర్వహించారు. శరీర నొప్పులను తగ్గించే వ్యాయామాలను ఫిజియోథెరపీ నిపుణుడు ప్రదర్శించగా, మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి రక్తహీనత ఉన్నవారికి ఇనుము మాత్రలు అందించారు. అవయవ దానంపై అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. అదే సందర్భంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కాలనీ అధ్యక్షుడు బూడిద శ్రవణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.ద

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కార్మిక హక్కుల గళం







**కీసర,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర మండలంలోని పలు ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ విషయాన్ని సిఐటియు కీసర మండల కన్వీనర్ బంగారు నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణతో పాటు కార్మిక హక్కులను కాపాడేందుకు అందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. రాంపల్లి, దాయరా, జాఫర్ గూడ, బండ్లగూడ, గోధుమకుంట, కరీంగూడ, దమ్మాయిగూడ ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు మండల నాయకులు, మున్సిపల్ కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం





**మల్లాపూర్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** మల్లాపూర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు నెమలి అనిల్ కుమార్ మరోసారి తన ప్రజాహిత దృక్పథాన్ని చాటుకున్నారు. బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా భవాని నగర్‌లోని వీధి సంఖ్య 3, 15 ప్రాంతాలను సందర్శించిన ఆయన దృష్టికి అక్కడి ప్రజలు తీవ్ర డ్రైనేజీ సమస్యను తీసుకొచ్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ స్తంభించడంతో దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు అధికమవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తీవ్రతను గుర్తించిన నెమలి అనిల్ కుమార్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో పాటు నియోజకవర్గ బాధ్యుడు మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అధికారులతో కలిసి ప్రదేశాన్ని పరిశీలించిన ఆయన, భవాని నగర్‌లో కొత్త డ్రైనేజీ పైపుల ఏర్పాటు పనులను తక్షణమే ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతులు అందించడం తన ప్రధాన బాధ్యతగా భావిస్తూ ప్రతి సమస్యకు వేగంగా పరిష్కారం చూపడంలో తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు వుండం శ్రీనివాస్, కొయలకొండ రాజేష్, హరికృష్ణ, పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**పొదలకూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** పొదలకూరు లోని పంచాయతీ బస్టాండ్ సెంటర్ లో నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డా.. బి.ఆర్. అంబేద్కర్ జయంతి మహోత్సవాలు మంగళవారం పొదలకూరు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు బి. గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పేదల పాలిటి ఆశాజ్యోతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు పూల ప్రశాంత్ , ఉపాధ్యక్షులు ధనుంజయ రావు ప్రధాన కార్యదర్శి అక్కెం జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎబిబిఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు సమస్యలు ఉప ముఖ్యమంత్రి దృష్టికి

### – సానుకూలంగా స్పందించినట్లు తెలిపిన నాయకులు



**అనంతపురం, ఏప్రిల్14. అక్షర టైమ్స్:–**వివిధ జిల్లాలోని గిరిజనులు పడుతున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎబిబిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ బానోత్ చక్రి నాయక్ ఆధ్వర్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఎబిఎంఎస్ ప్రతినిధులతో కలిసి కోరారు. మంగళవారం వారు ఉప ముఖ్యమంత్రితో మంగళగిరిలోని వారి క్యాంపు కార్యాలయంలో సమావేశమై వివిధ రకాల సమస్యలపై చర్చించి, సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. తండాలో తాగునీటి సమస్యలు, సీసీ (బీటీ) రోడ్లు లేని సమస్యలు, తండాలను మండల కేంద్రంతో కలిపే వివిధ ఆర్ అండ్ బి రోడ్డు లేని సమస్యలు, తండాలో సరైన విద్యుత్ కనెక్షన్ లేని సమస్యలు, సెల్ టవర్, కమ్యూనికేషన్ సమస్యలు, సరైన వైద్య సదుపాయాలు లేని తండాల వివరాలను వివరించారు. అదే విధంగా నిరుద్యోగులకు బ్యాక్ లాగ్ పోస్ట భర్తీల గురించి, గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ఆర్ఓ ఎస్ఆర్ పట్టాలు ఇవ్వాలి, గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్స్ గురించి వివరించారు. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇన్సెంటివ్ సబ్సిడీ విడుదల కొరకు, నర్సింహాపల్లి తండాకు నూతన సచివాలయ భవనము నిర్మాణం చేయడంతో పాటు మండలం హెడ్ క్వార్టర్స్ ని బుక్కపట్నం నుంచి పుట్టపర్తి మండలంకు మార్పు చేసే విషయం గురించి వివరించారు. వీర జవాన్ మురళీనాయక్ తండ్రికి కారుణ్య నియామకం కొరకు, జెఎన్టియుఏ కాకినాడ లైబ్రరీ అధ్యాపకులు డాక్టర్ దొరస్వామి నాయక్ కి ప్రొఫెసర్ హోదా కల్పించాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలంలోని 21 తండాలోని కిడ్నీ వ్యాధి మరణాలు, తాగునీటి సమస్య, రహదారుల సమస్య, విద్యుత్ సమస్య, వైద్య సదుపాయాలు వంటి విషయాలను వారితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎబిబిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ బానోత్ చక్రి నాయక్, కార్యదర్శి డాక్టర్ జటావత్ రాంబాబు నాయక్, యూత్ ప్రెసిడెంట్ విష్ణు నాయక్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ దొరస్వామి నాయక్, ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ జటావత్ బాలాజీ నాయక్, గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ నాగ నాయక్, స్టేట్ జాయింట్ సెక్రటరీ గోపాల్ నాయక్, ఎన్టీఆర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం బ్రిడ్జిలో అంబేద్కరుడికి అక్షర నీరాజనం

### – జై భీమ్ నినాదాలతో దద్దరిల్లిన గడ్డ



**పెన్ పహాడ్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** నిమ్న వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రూపశిల్పి, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామ పంచాయతీ పరిధిలో అంబరాన్నంటాయి. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, వార్డు ప్రతినిధులు,గ్రామ ప్రజలు ఏకమై బాబాసాహెబ్‌కు ఘనంగా నివాళు లర్పించారు. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుకలా కాకుండా, ఒక చైతన్య స్ఫూర్తిలా సాగడం విశేషం.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల లింగయ్య,మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. "అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన ఈ దేశపు ఆస్తి అని కొనియాడారు. చదువు, పోరాటం, సంఘటితం అనే మూడు సూత్రాలను తు.చ తప్పకుండా పాటించి, సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని" ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు.బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావడంతో అన్నారం బ్రిడ్జి పురవీధులు నీలి జెండాల కలయికతో కొత్త శోభను సంతరించుకున్నాయి. ప్రతి ఒక్కరూ ఒకే నినాదంతో "జై భీమ్ - జై తెలంగాణ" అంటూ నినదించడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. చివరగా, అంబేద్కర్ ఆశయాలను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తామని, ఆయన చూపిన బాటలో నడుస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్లు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. 1వ వార్డు మెంబర్ మీసాల గోపి, 3వ వార్డు మెంబర్ నగరికంటి రాంబాబు-భవాని, 5వ వార్డు మెంబర్ పొడపంగి కీర్తి సామెల్ లతో పాటు నాయకులు మీసాల స్వరూప, పృధ్వి, గౌతమ్, విజయ్, సరిత, శ్రీదేవి, ఈశ్వరమ్మ, స్వప్న, ప్రేమలత, ఈరమ్మ, కలమ్మ, శ్రీకాంత్, అశోక్, పటేడి బిక్షం, సామేలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కండి

### – యువశక్తియూత్ సేవలు అభినందనీయం



**బోనకల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:**–అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని, అదే అంబేద్కర్ కు ఇచ్చే సరైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, యువశక్తి యూత్ సలహాదారు ఏనుగు గాంధీ తెలిపారు. దేశ ప్రజలకు ఒక మహోత్తరమైన రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు హక్కుల కారణంగానే బడుగు బలహీన వర్గాలు పురోగతి సాధించాయని ఆయన తెలిపారు. అంబేద్కర్ 135 వ జయంతిని మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోదుగు రాంబాబు అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి సభను ఏనుగు గాంధీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అంబేద్కర్ శాంతి, సమైక్యత, పురోగమనాన్ని ఆకాంక్షించారన్నారు. రాపల్లి గ్రామంలో యువశక్తి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని గాంధీ అన్నారు. రానున్న కాలంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్య, వైద్య రంగాల్లో తోడ్పాటు అందిచండంతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. యువశక్తి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. బోనకల్లోని శాంతినిలయం, దివ్యదయాల్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, డిహెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి యంగల ఆనందరావు, పుర ప్రముఖులు గంగవరపు ప్రసాద్, తోట చలపతిరావు, ఏనుగు జనార్ధన్, నల్లమల నాగేశ్వరరావు, మోదుగు శివ, మోదుగు భూలక్ష్మీ, వెంకటేశ్వర్లు, మోదుగు నాగేశ్వరరావు, వార్డు సభ్యులు వెంకటకృష్ణ, జ్యోతి, గంగదేవర నరసింహారావు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

### – కలకోటలో ఉత్సాహం – అంబేద్కర్ ఆశయాలతో మార్మోగిన కలకోట

### – అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి కలకోటలో పిలుపు



**బోనకల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** కలకోటలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కలకోట సర్పంచ్ పైడిపల్లి అనిత, కిషోర్ బోనకల్ మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, కలకోట మాజీ సర్పంచ్ తోటపల్లి సాల్మన్ మాజీ ఉపసర్పంచ్ బందెల ముత్తయ్య, బోనకల్ మండలం మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కటికల శ్యామ్ ,విద్యావంతులు యంగల అమరయ్య బండి సుధాకర్, బండి ప్రసాద్, దామాల ఆనందరావు దుంపల విజయరాజు,, మండల నాయకులు యంగల ఆనందరావు, మాతంగి శ్రీనివాసరావు, యంగల కనకయ్య, తోటపల్లి రాజశేఖర్, ధర్మారావు, యేసు, బాబు,విద్యార్థులు వేము ప్రశాంత్, ధర్నాసి చంటి, పెరమాలపల్లి కార్తీక్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని అందరూ అనుసరించాలని పలువురు ప్రసంగించారు.విద్యే మన శక్తి అని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, యువత విద్యపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# తీరంలో వేటకు విరామం- రేపటి నుంచే అమలు

### నిషేధం అమలు తర్వాత వేటకు వెళ్తే చర్యలు–రెండు నెలల పాటు మత్స్యకారులను ఆదుకునేలా ప్రభుత్వం భరోసా



రాష్ట్రంలోని తీరప్రాంతంలో చేపల వేటపై రేపటి నుంచి నిషేధం అమల్లోకి రానుంది. దీంతో బాపట్ల జిల్లా చీరాల, వేటపాలెం, చినగంజాం,తో పాటు జిల్లాలోని సముద్రతీరంలో వేటను అధికారులు నిషేధించారు. చీరాల మండలం వాడరేవు సముద్రతీరంలో బోట్లు, వలలను మత్స్యకారులు ఒడ్డుకు తీసుకువచ్చి భద్రపరుస్తున్నారు. సముద్ర జీవసంపద పెంపుదల, చేపల సంతానోత్పత్తిని దృష్టిలో ఉంచుకుని ప్రతిఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజుల పాటు ప్రభుత్వం వేట విరామాన్ని ప్రకటిస్తుంది.

61 రోజుల విరామం: ఈ కాలంలో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతినకుండా కడలి పుత్రులకు ప్రభుత్వం భారీ ఆర్థిక సాయాన్ని కూడా అందజేస్తోంది. ప్రతి ఏటా వేసవి కాలంలో చేపలు, ఇతర సముద్ర జీవులు సంతానోత్పత్తి చేస్తాయి. ఈ కీలక సమయంలో యాంత్రిక పడవలతో వేట సాగిస్తే మత్స్య సంపద అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో సముద్ర పర్యావరణాన్ని కాపాడటానికి రాష్ట్ర మత్స్యశాఖ ఈ 61 రోజుల విరామాన్ని తప్పనిసరి చేసింది. ఈ నిబంధనలు రాష్ట్రంలోని అన్ని రకాల మోటారు బోట్లకు వర్తిస్తాయి. కేవలం సంప్రదాయ పడవల ద్వారా తీరానికి సమీపంలో వేట సాగించే వారికి మాత్రమే మినహాయింపు ఉంటుంది.నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా కట్టాల్సిందే: వేట విరామ సమయంలో నిబంధనలు అతిక్రమించి సముద్రంలోకి వెళ్లే వారిపై మత్స్యశాఖ కఠినంగా వ్యవహరించనుంది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ. 5,000 జరిమానా విధించడమే కాకుండా, వారి వలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అంతేకాకుండా, సదరు బోటు యొక్క లైసెన్స్, రిజిస్ట్రేషన్ ను ఏడాది పాటు రద్దు చేస్తారు. తీరప్రాంతాల్లో నిఘా ఉంచేందుకు కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసుల సహకారం తీసుకోనున్నారు. వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం భరోసా కలిపిస్తుంది. ప్రభుత్వ ఆర్థిక సాయం: వేట నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రభుత్వం 'మత్స్యకార భరోసా' పథకం కింద ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేస్తోంది. గత మూడేళ్ళ క్రితం ఆర్థిక సాయం అందలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఏడాది మత్స్యకార జీవన భృతి 20 వేలు ఇచ్చారని, ఈ ఏడాది కూడా ఇదే నెలలో భృతి ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు.

# ఎస్టీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**అనంతపురం,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–**ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి జిల్లా పరిషత్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ గురించి మాట్లాడుతూ.. ఆయన రాజ్యాంగాన్ని రాస్తూ బడుగు, బలహీన వర్గాలు, పేదలు విద్యలో వెనుక బాటలో ఉన్నారని వారు బాగా చదువుకొని సమాజంలో మంచి స్థాయికి ఎదగాలని సూచించారని అలాగే అంట రాని తనాన్ని పారద్రోలి అందరికీ సమాన హక్కులు, సమాన విద్యా అవకాశాలు కల్పించాలని సూచించారన్నారు. ఆయన అణగారిన వర్గాలకు చేసిన సేవలు చిరస్థాయిగా చరిత్రలో నిలిచేలా అందరికీ సమానత్వం, సామాజిక న్యాయం రాజకీయ ఎదుగుదలకు తోడ్ప డు తాయని వాటిని ప్రభుత్వాలు చిత్త శుద్ధి తో అమలు పరిచి బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేయాలని, అందరికీ విద్య, వైద్యం, స్తిర నివాసం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.కృష్ణమూర్తి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ కన్వీనర్ బి.ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ కృష్ణ మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.మల్లికార్జున, జిల్లా నాయకులు మురళీ కృష్ణ, కిషోర్ కుమార్, డేనియల్, గండికోట నారాయణ స్వామి, నిట్టూరు చంద్రశేఖర రావు, రామకృష్ణ, సురేష్ కుమార్, ప్రభాకర్, గోపాల్, మహేష్, రమేష్, వెంకటేష్ తిప్పేస్వామి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**పొదలకూరు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు పొదలకూరులోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం వైభవంగా నిర్వ హించారు. పాఠశాల యజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా యాజమాన్యం, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడు మాత్రమే కాదని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలతో ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వివరించారు. విద్యనే ఆయుధంగా భావించి సమాజంలో మార్పు తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థులు కూడా అంబేద్కర్ ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని, చదువు, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం అలవర్చుకోవాలని సూచించారు.

# ధూపహాడ్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు - పేదలకు వస్త్రదానం



**పెన్ పహాడ్,ఏప్రిల్14.అక్షర టైమ్స్: –** మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలమ్మ, స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిన్నని ఎల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సందీప్ పేదలకు వస్త్రదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. డీజే పాటల హోరు, మిఠాయిల పంపిణీతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్థికేషయ్య, ఉపసర్పంచ్ ఆర్తి నరేష్, మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు,ఉత్సవ కమిటీ సభ్యులు ఎడవెల్లి మధుబాబు, కత్తి ఉపేందర్, ప్రేమ్ కుమార్, జిల్లా శ్రీను, గుగ్గిళ్ళ హుస్సేన్,గ్రామ పెద్దలు మల్లేపల్లి రామయ్య, జడ వీరయ్య, సైదయ్య, ఆర్తి శ్రీనివాస్, ఎరుకల చంద్రశేఖర్ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శిగా యంగల ఆనందరావు



**బోనకల్,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కార్యదర్శిగా యంగల ఆనందరావు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి 2వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో 31 మంది కౌన్సిల్ సభ్యులుగా, 18 మంది కార్యవర్గ సభ్యులుగా, 11 మంది ఆఫీస్ బేరర్లుగా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆనందరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో దళిత హక్కుల పోరాట సమితి పక్షాన దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, దళితుల అభివృద్ధికై అనేక పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తమ ఎన్నిక పట్ల కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక పట్ల సిపిఐ కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, బత్తినేని నీరజ, జక్కుల రామారావు, సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పారుపల్లి నరసింహారావు, ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు.

## రాష్ట్ర టీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అనగాని సత్యప్రసాద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్తులు, త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుధీరగంగా చేర్చించారు. తదుపరి రాష్ట్ర రెవిన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కూడా కలిశారు. ఈ సందర్భంగా... దర్శి లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అద్దె భవనం లో కొనసాగుతుంది. కావున నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి నిధులు మంజూరు చేయవలసినదిగా కోరడమైనది. అందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

## దర్శి డిగ్రీ కాలేజీకి నిధులు కేటాయించండి

### మంత్రి నారా లోకేష్ కు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వినతి

### సానుకూలంగా స్పందించిన నారా లోకేష్



**దర్శి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** దర్శి డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అందుకు అవసరమైన అంచనాలు ఇవ్వాలని ఇంజనీర్ అధికారులు అంచనాలను పంపాలని కోరినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన దర్శి లో డిగ్రీ కళాశాల పక్కా భవనాలు నిర్మాణం జరగక తరగతి గదులు లేక ఇబ్బందిగా ఉందని ఈ సందర్భంగా వివరించారు. దీనిపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు లక్ష్మీ వివరించారు.

## ప్రధాని మోడీకి మహిళా వందనం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** మహిళా రిజర్వేషన్ నారి శక్తి వందన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టడం ఎంతో గర్వకారణం అని దర్శి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంటు విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్ కల్పించాలని ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం గొప్పది అని ఆమె అన్నారు. ఈ నెల 16వ తేదీ పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం భారత ప్రజాస్వామ్యంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది అన్నారు. నారీ శక్తి వందన్ అధినేయం మహిళా సాధికారికతతో పాటు దేశ ఉన్నతికి దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలో పరిపాలనలో చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని నరేంద్ర మోడ ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం మహిళలలో మనోధైర్యాన్ని నింపడమేనన్నారు. భారతమాతను పూజించే దేశంగా నారి శక్తికి వందనం పలుకుదాం ఈ బిల్లు ఆమోదం పొందడానికి అవసరమైన మద్దతు అందరు ఎంపీలు ఇవ్వాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భారత దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు లేఖ ద్వారా కోరడం అభినందనీయం. మహిళల అభ్యున్నతి సాధికారికత ఉన్నత శిఖరాల కు చేరుకోవాలన్న మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ సాధన లో భాగంగానే బిల్లుకు మద్దతు తెలుపుతూ అందరినీ కూడగట్టడం తెలుగు మహిళలందరి తరపున ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాలని మహిళలందరి తరపున మోడీజీ కి జేజేలు పలకాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు.

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు





**దర్శి,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** దర్శి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు దర్శి పార్టీ ఆఫీసులో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వెన్నపూస వెంకట్ రెడ్డి , వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కె.వి రెడ్డి , స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి పోలయ్య , దర్శి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి ఏసుదాసు , మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం , జాన్ , శామ్యూల్ , దర్శి మున్సిపల్ కౌన్సిలర్ మేడం మోహన్ రెడ్డి , తుళ్లూరు బాబురావు, ఆవుల జ్యోతి, శివారెడ్డి , ఎంపీటీసీ బండి గోపాల్ రెడ్డి , దర్శి టౌన్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి , దర్శి నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ బుజ్జి మరియు దర్శి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు



**ఒంగోలు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** ఒంగోలు పార్టీ ఆఫీస్ లో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ , ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి , ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి , ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు

### పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

### అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు

### పేద విద్యార్థుల సంక్షేమంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు

### బాపట్ల జిల్లా యద్దనపూడి అంబేద్కర్ గురుకులంలో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ









**ఒంగోలు,ఏప్రిల్ 14.అక్షర టైమ్స్:–(బ్యూరో, షేక్. కరిముల్లా) :** బాపట్ల జిల్లా యద్దనపూడిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, బాత్రూములను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జీవిత చరిత్ర, జీవన శైలిని విద్యార్థులకు మంత్రి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రూ. 143 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మత్తులు చేశామన్నారు. పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్న సంకల్పంతో రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు మూడు నుంచి పదికి పెంచామని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులకు జర్మనీ భాషలో శిక్షణ ఇప్పించి జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. పేద విద్యార్థుల విద్య, సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీపడని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన మహానేత అంబేద్కర్

### జడ్పీటీసీ నాగిరెడ్డి





**కురిచేడు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:–** అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన మహాశక్తి, భారత రాజ్యాంగ నిర్మాత, మన ఆత్మగౌరవ ప్రదాత బోధిసత్వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కురిచేడులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్సీ,యస్టీ, బీసీ,మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ నాగిరెడ్డి మాట్లాడుతూ తరతరాల బానిసత్వాన్ని తన జ్ఞానంతో బద్దలు కొట్టిన ఆ యుగ పురుషుడిని స్మరించుకోవడం మన అదృష్టం అని తెలిపారు. మండల యస్ సి సెల్ ఉపాధ్యక్షుడు కంభంపాటి వెంకట రమణయ్య మాట్లాడుతూ జ్ఞానం, సమానత్వం మరియు సామాజిక న్యాయమే లక్ష్యంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం మనందరికీ రక్షణ కవచం అన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగస్వాములవుతూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. కులమతాలకు అతీతంగా అందరూ సమానంగా ఎదిగే సమసమాజాన్ని నిర్మిద్దామని, చదవండి, సమీకరించండి, పోరాడండి“ అన్న అంబేద్కర్ పిలుపుతో ముందడుగు వేసి బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు మేరువ సుబ్బారెడ్డి, జిల్లా ఆర్టీఐ కార్యదర్శి కంభంపాటి జోసెఫ్, జిల్లా మైనార్టీ సెల్ కార్యవర్గ సభ్యులు షేక్ మౌలాలి, యంపిటీసీ బుల్లం వెంకటనర్సయ్య,మాజీ ఏయంసి వైస్ చైర్మన్ కండె గంగయ్య,మండల జీసీ సెల్ అధ్యక్షులు అంకె వెంకటేశ్వర్లు, మండల యస్టీ సెల్ అధ్యక్షులు మేంద్రాగుత్రి నాగాంజనేయులు, మండల రైతు విభాగం అధ్యక్షులు ముసిరిక యోగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు మూలే నాగమణి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముహమ్మద్ జానీ, మండల సోషల్ మీడియా కన్వీనర్ కోలా సంతోష్ కుమార్, ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఊట్ల వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకె గోపాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు గండి గంగయ్య, మండల దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి కంభంపాటీ అనిల్, మండల పంచాయతీ రాజ్ వింగ్ ఉపాధ్యక్షులు అనుగొండ వెంకట నారాయణ, పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కంభంపాటి నాగరాజు,పట్టణ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఖాసిం,పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కౌలూరి ఏడుకొండలు, పట్టణ యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కంభంపాటీ సాల్మన్, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి బోగ్యం సుబ్బారావు, గంగదొనకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆసుపల్లి చెన్నారెడ్డి, నాయకులు అడ్డగబొట్టు కుమార్, శ్రీరాం రత్తయ్య, బూత్ కన్వీనర్ నుసుం చిన్న వెంకటరెడ్డి (బుజ్జి), కోట ఏలియ్య, కంభంపాటి పెద్ద సాయన్న, మోటాటి పుల్లారెడ్డి, గుంటక నాసర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యానికి అంబేద్కర్ ప్రతీక: కలెక్టర్ పి. రాజాబాబు





**ఒంగోలు,ఏప్రిల్14.అక్షర టైమ్స్:**-(బ్యూరో, షేక్. కరిముల్లా) : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. బాబాసాహెబ్ 135వ జయంతిని పురస్కరించుకుని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులో నిర్వహించిన వేడుకలలో కలెక్టర్ తో పాటు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి. ఎన్.విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, ఇతర ప్రజా ప్రతినిధులు, మాజీ మేయర్ గంగాడ సుజాత, దళిత సంఘాల నాయకులతో కలిసి ముందుగా హెచ్.సి.ఎం. కాలేజీ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తదుపరి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు, అంబేద్కర్ భవనంలోని విగ్రహానికి వీరు పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ భవనంలో బాబా సాహెబ్ జయంతి మహోత్సవం కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు, దళిత సంఘాల నాయకులు కేకు కట్ చేసి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యానికి అంబేద్కర్ ప్రతీకగా నిలిచినట్లు చెప్పారు. బాల్యంలో పేదరికంతో గడిపినప్పటికీ ఉన్నత విద్యాభ్యాసం చేసి, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించే ఉన్న స్థానానికి ఎదిగిన అంబేద్కరును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. అంబేద్కర్ స్ఫూర్తితో, పోరాట పటిమతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పేదరికం నిర్మూలించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పి-4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనితోపాటు ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ అందేలా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెడతానని కలెక్టర్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వారికి పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ దూర దృష్టి కలిగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ చూపిన బాటలోనే పేదరికం నిర్మూలించేందుకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ భవనానికి అవసరమైన ఫర్నిచర్, ఇతర మరమ్మతులను 75 లక్షల రూపాయలతో చేపడుతానని ప్రకటించారు. ఈ ప్రాంగణంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పారు. ఒంగోలు నగరంలో అన్ని వసతులతో ఎస్సీ స్టడీ సెంటర్ ను కూడా పెట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నగరంలో జగ్జీవన్ భవన్ ను కూడా నిర్మిస్తామన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. వన్నె తరగని వ్యక్తిత్వం అంబేద్కర్ సొంతమని అన్నారు. బుద్ధిని తర్వాత భారతదేశంలో జన్మించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన వ్యాఖ్యానించారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను సమన్వయంతో పనిచేసి పరిష్కరిస్తామని చెప్పారు. రియాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతి కోసం దూరదృష్టితో ఆలోచించి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీడీ జోసఫ్ కుమార్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్. శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు నీలం నాగేందర్, ఉసురుపాటి బ్రహ్మయ్య, పాలడుగు విజయేంద్రన్, చప్పిడి వెంగళరావు, బిల్లా చెన్నయ్య, చప్పిడి రవిశంకర్, తోరటి ఆనంద్, జంగ్రాజుపల్లి ఆంజనేయులు, కోటి మాదిగ, కత్తి కళ్యాణ్, పెద్ది పోగు కోటేశ్వరరావు, తుల్లిబల్లి అశోక్, కొమ్ము రవిచంద్ర, తిరువీధి బాబు, కొమ్ము సామేలు, లింగంగుంట రవిబాబు, చుండి శ్యాంసన్, చంద్ర బోసు, వర్ల దేవదాసు, రఘురాం, బుద్ధ కోటి, చైతన్య ప్రసాద్, శశికాంత్ భూషణ్, రాజు విమల్, తదితరులు ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు కలిసి సహపంక్తి భోజనం చేశారు.



# బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

## ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది. పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది.మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటం టే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ఒక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. "ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం




సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు

# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



## హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్‌పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (రాజూరా ూాంంశీఎఖ్‌వం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

# భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

**' డిక్లరేషన్‌'కు 88 దేశాల సంతకాలు అశ్విని వైష్ణవ్**

**ఢిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో**

**ఢిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం**



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించినట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."ఢిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'ఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై ఢిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్నోవేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

# ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

**ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్**

**ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం**

**యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు**

**క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు**

**కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ**

**ఏప్రిల్ నుంచి అందుబాటులోకి**




దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ 'డ్రాగన్'పై పెరుగుతున్న హైప్


పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న డ్రాగన్ సినిమా రోజురోజుకు వార్తల్లో నిలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ క్రేజ్‌ను సంపాదించింది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' వంటి వరుస విజయాల తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించడం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా ఈ సినిమాకు సంబంధించి షూటింగ్, నటీనటుల ఎంపికపై సోషల్ మీడియాలో అనేక రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరోతో సమానంగా పవర్‌ఫుల్ విలన్ పాత్ర ఉంటుందని ఇప్పటికే టాక్. తొలుత మలయాళ స్టార్ టోవినో థామస్ ను నెగటివ్ రోల్ కోసం సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఎన్టీఆర్‌కు ధీటుగా నిలిచే విలన్‌గా ఆయనను ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే చర్చలు జరిగాయని, త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని టాక్ నడుస్తోంది. ఇక షూటింగ్ ఆగిపోయిందంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఎన్టీఆర్ లుక్ విషయంలో డైరెక్టర్‌తో విభేదాలు వచ్చాయని ప్రచారం జరిగినా, అందులో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసింది. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల కోసం ప్రతి షెడ్యూల్ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణమేనని, ప్రస్తుతం షూటింగ్ ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతోందని తెలిపింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ఇప్పటివరకు చూడని రగ్గడ్, ఊర మాస్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే లీక్ అయిన కొన్ని ఫోటోలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ లేదా టైటిల్ టీజర్ విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని రవి బస్రూర్ అందిస్తున్నారు. ఈ సినిమా 2026 చివరిలో లేదా 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే అవకాశం ఉంది.

## కాశీ అనుభవాలపై నటుడు ఆర్య సంచలన వ్యాఖ్యలు

### సాధువుల వేషంలో క్రిమినల్స్ ఉన్నారంటూ కామెంట్



తమిళ్‌తో పాటు తెలుగులోనూ హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్య తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. త్వరలో విడుదల కానున్న తన కొత్త చిత్రం 'మిస్టర్ ఎక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా ప్రారంభమయ్యాయి. తన కెరీర్ ప్రారంభంలో చేసిన నేనే దేవుడ్ని సినిమా షూటింగ్ సందర్భంగా ఎదురైన అనుభవాలను ఆర్య గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం వారణాసి (కాశీ)లో కొంతకాలం షూటింగ్ జరిపామని, అక్కడ నిజమైన సాధువులతో పాటు నకిలీ వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. ఆర్య మాట్లాడుతూ.. కాశీలో ఉన్న సాధువుల్లో చాలా మంది నిజాయితీ గలవాళ్లే. కానీ కొంతమంది మాత్రం సాధువుల వేషంలో క్రిమినల్స్‌గా ఉంటారు. వాళ్లకు ఎలాంటి గుర్తింపు పత్రాలు ఉండవు. పేరు అడిగినా 'స్వామి' అని మాత్రమే చెబుతారు. కొంతకాలం అక్కడ దాక్కొని తర్వాత వెళ్లిపోతారు" అని చెప్పారు అంతేకాకుండా కుంభమేళా సందర్భంగా కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశముందని ఆర్య వెల్లడించారు. "మేము కుంభమేళా షూటింగ్‌కు వెళ్లినప్పుడు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సాధువుల వేషంలో ఆయుధాలు కూడా కలిగి ఉంటారని చెప్పారు అని ఆయన పేర్కొన్నారు. ఆర్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన మాటలకు మద్దతు తెలుపుతూ, వాస్తవ పరిస్థితులను వెల్లడించారని అంటుండగా... మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శిస్తున్నారు.ఏదేమైనా, ఒక ప్రముఖ నటుడు ఇలాంటి విషయాలపై బహిరంగంగా మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది. ఇది నిజంగా పరిస్థితులని ఉద్దేశించి చెప్పడమా ? లేక అతిశయోక్తి వ్యాఖ్యలా? అనే దానిపై ప్రస్తుతం నెటిజన్ల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది.



## ఎస్క్వైర్ ఇండియా కవర్ పేజ్‌పై రామ్ చరణ్ మెరుపులు.. గ్లోబల్ స్థాయిలో అరుదైన గుర్తింపు!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ముద్ర వేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియా ఏప్రిల్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన దర్శనమిచ్చారు. దుబాయ్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ఫోటోషూట్‌లో రామ్ చరణ్ స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చరణ్... ఈ కవర్ ఫీచర్‌తో మరో మైలురాయిని అందుకున్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ఆ ఘనత సాధించిన రెండో తెలుగు హీరోగా రామ్ చరణ్ నిలిచారు. దీంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో చరణ్ స్టైలింగ్, ప్రెజెన్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండటంతో, ఆయన గ్లోబల్ అప్పీల్ మరింత బలపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభిమానులు ఆయన పూర్తి ఇంటర్వ్యూకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఒక పాట మినహా మిగిలిన భాగాలన్నీ కంప్లీట్ కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో భారీ వ్యూస్ సాధించి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. బుచ్చిబాబు స్టైల్ ఎమోషన్స్, చరణ్ మేకోవర్ కలిసి ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఒకవైపు అంతర్జాతీయ మ్యాగజైన్ కవర్‌పై మెరుస్తూ, మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న రామ్ చరణ్... ఈ ఏప్రిల్‌లో అభిమానులకు డబుల్ ట్రీట్ అందిస్తున్నాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల..

### యోధుడిగా అదిరిపోయే లుక్, దేశభక్తి కథపై అంచనాలు పీక్స్!

యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.





## ఎన్నాళ్లీ సింగిల్ బతుకు? క్లారిటీ ఇచ్చిన రామ్

తెలుగు హీరోల్లో బ్యాచిలర్స్ అనుకున్న వాళ్లకు కూడా ఒక్కొక్కళ్లకు పెళ్లిళ్లు అయిపోతున్నాయి. ప్రస్తుతం చూసుకుంటే ప్రభాస్, రామ్, సాయిధరమ్ తేజ్ లాంటి కొందరు మాత్రమే ఇంకా సింగిల్‌గా ఉన్నారు. వీళ్లలో ప్రభాస్ చేసుకుంటాడా అంటే సందేహమే. సాయిధరమ్ తేజ్ మాత్రం ఈ ఏడాదో వచ్చే ఏడాదో శుభవార్త చెప్పేలా ఉన్నాడు. రామ్ మాత్రం ఇప్పుడు తన సింగిల్ స్టేటస్, పెళ్లి వాటిపై పరోక్షంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయమై స్పందించాడు. 'చిన్నప్పటి నుంచి నేను ఒంటరిగా ఉండటం అలవాటుపడ్డా. ఖాళీ టైంని ఒక్కడినే ఆస్వాదిస్తుంటా. స్నేహితులు, మిగతా వాళ్లతో గడపటం ఇష్టమే ?కానీ నాకోసం నేను టైమ్ కేటాయించుకోవడంలో ఆనందముంది. ఆ ఏకాంతం నాకు ఎంతో రిలాక్స్‌గా అనిపిస్తుంది. ఎవరైనా నా జీవితంలోకి వస్తే వాళ్లతో సమయం గడిపేందుకు సిద్ధమే. రాకపోయినా ఒంటరిగా సంతోషంగా ఉంటాను. ఇదేదో కావాలని తీసుకున్న నిర్ణయమైతే కాదు' అని రామ్ చెప్పుకొచ్చాడు. రామ్ మాటల బట్టి చూస్తుంటే జీవితాంతం సింగిల్‌గానే ఉండిపోతాడేమో అనిపిస్తుంది. ఇతడి గత సినిమా 'ఆంధ్ర కింగ్ తాలుకా' టైంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేతో డేటింగ్ రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు రామ్ మాటల బట్టి చూస్తుంటే అవన్నీ ప్రమోషన్స్ కోసం సృష్టించినట్లే అనిపిస్తున్నాయి. ఇకపోతే ఇండస్ట్రీలో వందలాది మందితో పనిచేయడం గురించి మాట్లాడుతూ.. అది తప్పదని చెబుతూనే, అందరి మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్నానని చెప్పుకొచ్చాడు. లాక్‌డౌన్‌లో ఏడాదిన్నర పాటు ఒంటరిగానే బతికానని గుర్తుచేసుకున్నాడు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com